మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

**మాగనూరు,మార్చి 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్నటు వంటి రేషన్ బియ్యం కొంతమంది దళారులు ఇదే అదనుగా చేసుకొని కర్ణాటకకు రేషన్ బియ్యాన్ని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతినెల రేషన్ బియ్యం వేయగానే మండల కేంద్రంలోని ప్రతి గ్రామం తిరిగి రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు తీసుకొని వాటిని కర్ణాట కకు తరలించడం జరుగుతుందని ఇంత జరిగిన కూడా పోలీస్ యంత్రాంగం గాని రెవెన్యూ యంత్రాంగం గాని చూసి చూడనట్టుగా దళారులను ఏమాత్రం పట్టించుకో కుండా ఉండడం ప్రజలు విడ్డూరంగా చూస్తున్నారు. ఇదే నిత్యం జరిగినట్లయితే నిరుపేద ప్రజలు తినడానికి కనీసం బియ్యం కూడా దొరకనటువంటి పరిస్థితి ఏర్పడు తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టినటువంటి ఈ పథకం సజావుగా పేదలకు అందించాలంటే కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కనీసం ఇకనైనా రెవెన్యూ సిబ్బంది కానీ సివిల్ డిపార్ట్మెంట్ కానీ వీటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు భావిస్తున్నారు.


ఇంటింటికి వెళ్లి రేషన్‌బియ్యం కొనుగోలు చేస్తున్న దళారులు

## ఇది అప్రజాస్వామికం..

- కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఆక్షేపనియం
- జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి
- బిఆర్ఎస్ శ్రేణుల నిరసన
- సీఎం దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులు


జడ్చర్లలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

**మహబబ్‌నగర్ బ్యూరో, మార్చి14, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా ప్రజాపాలన కొనసాగిస్తూ, గ్యారంటీలు అమలు పర్చకుండా కాలయాపన చేస్తుందని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, నిరసిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా మండల కేంద్రాల్లో శుక్రవారం సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంతో పాటు జడ్చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రజలను తప్పుదోవ పట్టించి. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ పై అనుచిత మైన వాఖ్యలు చేయడం సరికాదని విమర్శించారు. సాక్షాత్తు అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సభను ఉదేశించి గౌరవంగా మాట్లాడితే,సభాపతిని అగౌరవ పరిచాడంటూ సభనుంచి సస్పెండ్ చేయడం జరిగిందని ఇది అప్రజా స్వామీకమన్నారు. జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నందకిషోర్‌గౌడ్, నాయకులు పిట్టల మురళి, నాగిరెడ్డి, శ్రీకాంత్, కరాటే శ్రీను,ఇర్ఫాన్, బీకేఆర్,కోనేటీ నర్సింహులు, ఇంతియాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

- ఘనంగా హోలీ వేడుకలు
- చిన్న, పెద్ద తేడా లేకుండా రంగుల పండుగ
- రంగుల మయమైనా పల్లె, పట్టణాలు


హోలీ వేడుకలో చిన్నారులు,యువత



**మహబూబ్‌నగర్ బ్యూరో, జడ్చర్ల, మార్చి 14 ప్రభాతవార్త:** హోలీ పండుగ సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా పల్లెలు పట్టణాలు తేడా లేకుండా చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా అందరూ రంగులపండుగలో మునిగితేలారు.ఒకరిపై ఒకరు రంగులుచల్లుకుంటూ,నృత్యాలతో,పాటలతో హోలీ ఉత్స వాలను ఆనందంగా జరుపుకుంటున్నారు.హోలీకా దహనం తర్వాత హోలీ వేడుకలు మరింత ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. పట్టణాల తోపాటు గ్రామాల్లోనూ ప్రజలు పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్‌లో:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. తెల్లవారుజాము నుంచే యువకులు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రంగుల పండుగను జరుపుకున్నారు. క్లాక్‌టవర్ చౌరాస్తాలో పెద్ద ఎత్తున యువకులు, పట్టణవాసులంతా కలిసి రంగులు చల్లుకొని ఉత్సాహంగా గడిపారు.బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌సాగర్ ఆధ్వర్యంలో ఎంవీఎస్ కళాశాలలో హోలీ వేడుకలు నిర్వహించారు.

**జడ్చర్లలో:** జడ్చర్ల మున్సిపాలిటీతో పాటు అన్ని గ్రామాల్లో హోలీ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. పద్మావతి కాలనీ,విద్యానగర్ కాలనీలో మహిళలు ఉత్సాహంగా రంగులు చల్లుకొని పండుగ జరుపు కొన్నారు. బిజెపి మహిళా మోర్చా మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి ఆధ్వర్యంలో సామూహికంగా రంగుల పండుగను నిర్వ హించారు. సంస్కార భారతీయ ఆధ్వర్యంలో చిన్నారులు ఆనందంగా రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, చిన్నారులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని అన్ని కాలనీలో యువకులు చిన్నారులు అంతా కలిసి ఘనంగా హోలీ వేడుకలను జరుపుకొన్నారు.

**భూత్పూర్,మార్చి 14,ప్రభాతవార్త :** రంగుల కేలి హోలీ సంబరాలు గురువారం భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాలలో యువకులు,పలు పార్టీల నాయకులు,చిన్నారులు ఘనంగా నిర్వహించారు. భూత్పూర్ పట్టణంలో బీఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.బాజా భజంత్రీలు,డప్పులతో నృత్యాలు చేస్తూ రంగులు పూసుకుంటూ పట్టణంలో ర్యాలీగా వెళ్ళి పలువురిని అబ్బుర పరిచారు.బీఆర్ఎస్ నాయకులు టి మురళిధర్‌గౌడ్ నేతృత్వంలో నాయకులు గడ్డం రాములు,సత్తూర్ సురేష్‌గౌడ్,సత్తూర్ రాకేష్‌గౌడ్,సత్తూర్ కృష్ణయ్యగౌడ్‌లు,కాంగ్రెస్‌కు చెందిన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్ఇతర నాయకులు హోలీ సంబరాలు నిర్వహించారు.ఇదే విధంగా భూత్పూర్ మండలంలోని మద్దిగట్ల గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,రాంరెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకుడు కూచుకూళ్ల రవీందర్‌రెడ్డిలు హోలీ సంబరాల్లో మునిగితేలారు.



## నేటి నుండి ఒంటిపూట బడులు

- ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం
- ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు
- 1 నుంచి 9 తరగతి వరకు పరీక్షల తేదీలు ఖరారు




**మహబూబ్‌నగర్ బ్యూరో మార్చి 14 ప్రభాతవార్త:** ఎండల తీవ్రత నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో సర్కార్ బడులను ఒంటిపూట నడపాలని విద్యశాఖ నిర్ణయించింది. విద్యా సంవత్సరం ముగిసే వరకు ఒక్కపూట బడులు కొనసాగనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ప్రతి రోజు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు స్కూల్స్ పని చేయనున్నాయి.ఇక,10వతరగతి పరీక్ష కేంద్రాల్లో ఒంటి గంటనుంచి సాయంత్రం5వరకు క్లాసులుజరగనున్నట్లు అధికారులుస్పష్టం చేశారు.

**పెరిగిన ఎండల తీవ్రత:** రాష్ట్రంలోనే కాదు ఉమ్మడి పాలమూరులోనూ క్రమంగా ఎండ లు మండిపోతున్నాయి. ఉదయం 9 గం.లకే బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. మధ్యాహ్నం, మధ్య రాత్రి వేళల్లో ఉక్కపోతతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని విద్యాశాఖ ఒంటి పూట బడులు నిర్వహించడానికి అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 2025 మార్చి 15వ తేదీ నుంచి ఈ ఒక్క పూట బడులు కొనసాగనున్నట్లు తెలిపారు. ఉదయం 12:30 మధ్యాహ్న భోజనం నిర్వ హించనున్నారు.

**1నుంచి 9 తరగతి వరకు పరీక్ష తేదీ ఖరారు:** ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు వార్షిక పరీక్షల తేదీలను ప్రభుత్వం ఖరారు చేసింది. ఏప్రిల్ 9న పరీక్షలు ప్రారంభమై 17వ తారీఖున పరీక్షలు ముగియనున్నాయి. మూల్యాంకనం అనంతరం ఏప్రిల్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. ఇక, లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23వ తేదీ వరకూ ఒంటి పూటబడులు కొనసాగనున్నా యి.

# ఎర్రవల్లి కొత్త మండల పరిషత్‌లో వసతులు కరువు

◆ ఒక టేబుల్.. ఒకే కుర్చీ ◆ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటో ఏర్పాటులో అధికారుల నిర్లక్ష్యం


కొత్త ఎర్రవల్లి మండల పరిషత్ కార్యాలయంలో వసతులు లేని ఒకే టేబుల్


ఎర్రవల్లి మండల పరిషత్ కార్యాలయంలో గోడకు చిన్నదిగా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఫోటో

**ఇటిక్యాల, మార్చి 14 ప్రభాతవార్త:** నూతన ఎర్రవల్లి మండల కేంద్రంలో గత జనవరి నెల చివరలో ఎర్రవల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో తాత్కాలికంగా మండల పరిషత్ కార్యాలయాన్ని అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు.జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు అట్టహాసంగా ప్రారంభించారు. అయితే కార్యాలయాన్ని ప్రారంభించి 2 నెలలు కావస్తున్న మండల పరిషత్ కార్యాలయంలో హాలులో కేవలం ఒక చిన్న టేబుల్. దానికి చిన్న కుర్చీ మాత్రమే ఏర్పాటు చేసుకున్నారు. అధికారులు వచ్చిన పంచాయతీ కార్యదర్శులు వచ్చిన కూర్చోవడానికి కుర్చీలు కూడా లేని పరిస్థితి దాపురిస్తుంది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఫోటోను కూడా చిన్నగా ఏర్పాటు చేయడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహించార నడంలో ఎలాంటి సందేహంలేదు.. కార్యాలయం ప్రారంభం రోజు కొత్త ఎర్రవల్లి మండల పరిషత్ కార్యాలయానికి ఇన్చార్జి ఎంపీడీవోగా అబ్దుల్ సయ్యద్ ఖాన్ బాధ్యతలు తీసుకున్నారు. ఎర్రవల్లి మండలం 15 గ్రామపంచాయతీ లతో కొనసాగుతుండగా కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే ఈ కార్యాలయానికి ఇటిక్యాల మండల పరిషత్ కార్యాలయం నుండి జూనియర్ అసిస్టెంట్ గా భారతి. అటెండర్ వెంకటేష్ ను డిప్యూటేషన్ పై బదిలీ చేశారు. నాటినుండి నేటి వరకు కార్యాలయంలో ఒకే కుర్చీ. ఒకే టేబుల్ మాత్రమే ఉన్నాయి.అందులో పని చేసే మహిళ ఉద్యోగి గదిలో నేలపై కూర్చొని విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక వారం రోజుల క్రితం పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించిన సమయంలో టెంట్ హౌస్ లో కుర్చీలను కిరాయికి తీసుకొచ్చి సమావేశం అనంతరం తిరిగి అప్పజెప్పినట్లు సిబ్బంది తెలిపారు. కొత్తగా ఏర్పాటు అయిన మండల పరిషత్ కార్యాలయానికి ఇదివరకే జిల్లా సంబంధిత ఉన్నతా ధికారులు ఇటిక్యాల మండల పరిషత్ కార్యాలయం నుండిఎర్రవల్లి మండలానికి 50శాతం మేరా బీరువాలు, కుర్చీలు, టేబుళ్లు, కంప్యూటర్ వంటి ఇతర వస్తువులనుపంపించాలని ఆదేశాలు ఉన్న అక్కడ నుండి కొత్త ఎర్రవల్లి మండలానికి ఒక్క వస్తువు కూడా పంపిన దాఖలాలు లేవని ఇబ్బంది వాపోతున్నారు. ఫిబ్రవరి నెల చివరి లేదా మార్చి నెలలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగే అవకాశం ఉందని జిల్లా అధికారులు ఆగమేఘాల మీద ఎర్రవల్లి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. కాగా ఇటిక్యాల మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉండగా ప్రజలకు చేరువలో పాలన సౌలభ్యం కోసం అప్పటిరాష్ట్ర ప్రభుత్వం జిల్లాల్లో కొత్తగా ఎర్రవల్లి గ్రామపంచాయతీని మండల కేంద్రంగా2023 ఆగస్టు నెలలో ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. అదే ఏడాది సెప్టెంబర్ నెల మొదటి వారంలో కొత్తగా ఏర్పడినఎర్రవల్లి మండలం కేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాలులో మొదటగా తాహసిల్దార్ కార్యాలయాన్ని అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి, అల్లంపూర్ ఎమ్మెల్యే అబ్రహం చేతుల మీదుగా ప్రారంభించిన సంగతి తెలిసిందే.

## సామాజిక ఐక్యతకు ప్రతీక హోలీ

- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్


హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్, మార్చి 14 ప్రభాతవార్త :** అందరూ ఐక్యంగా ఎలాంటి తారతమ్య వయో భేదం లేకుండా ఆనందంగా జరుపుకునే సంబరం హోలీ అని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు శుక్రవారం రోజు ఉదయం జిల్లా పోలీసు కార్యాలయముకు చేరుకున్న అధికారులు సిబ్బంది ముందుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అధికారులు, సిబ్బంది రంగులు పూయడంతో ప్రారంభమైన హోలీ సంబురాల్లో ఎస్పీతో పాటు డీఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది సైతం తమ స్థాయిలను మరిచి హోలీ సంబురాల్లో మునిగితేలారు. హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుపోవడంతో పాటు ఎస్పీని అధికారులు సిబ్బంది వారి భుజాలపై ఎత్తుకొని పోలీసులు కేరింతలతో పండుగ వేళ సిబ్బందికి రంగులు రాసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ సంబురాలలో జిల్లాలోని పాత్రికేయులు సాహితి కళావేదిక ప్రతినిధులు పోలీసు కార్యాలయానికి చేరుకోని ఎస్పీ పరస్పర ఇరువురు రంగులు పూసుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ ఈ హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి రంగులతో సామాజిక ఐక్యతతో ఆనందాన్ని వ్యక్తపరిచే పండుగగా ఆయన అభివర్ణించారు. ఇలా కలసి మెలసి ఆడటం వల్ల అందరికీ తమ బాల్యం గుర్తు వస్తుందనితన చిన్ననాటి విషయాలను కూడా ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. ఉట్టి కొట్టడం లాంటి ఒక వేడుకను నిర్వహించి అందులో విజేత అయిన వారికి ఐదు వేలరూపాయల నగదు బహుమతిని ఎస్పీ రావుల గిరిధర్ అందజేశారు.ఇక ఈ హోలీ పండుగ సందర్భంగా వనపర్తి జిల్లాల్లో ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం పోలీసుల బందోబస్తు నిర్వహిస్తున్నారని కాబట్టి కొంతమంది పోలీసులు మాత్రమే ఈ హోలీ ఉత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు. మిగతా పోలీసులు మొత్తం కూడా హోలీ పండుగ రోజు శాంతి భద్రతలు లోపించకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటులో నిమగ్నమై ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి సిఐ, కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,అప్పలనాయుడు, శ్రీనివాస్, ఎస్సైలు, జర్నలిస్టులు, గుంద్రాతి మధుగౌడ్,మాధవరావు, కే,రవిశంకర్,రాజు, ప్రశాంత్, విజయ్, మన్యం, భాస్కర్, రవికాంత్, ఆంజనేయులు, దినేష్, మల్లికార్జున్, ఉపాధ్యాయులు పలుస శంకర్‌గౌడ్, బైరోజు చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, పోలీసు సిబ్బంది, అధిక సంఖ్యలో హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని పాల్గొన్నారు.


హోలీ సంబరాల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ , వనపర్తి జిల్లా పాత్రికేయులు

## జాడ తెలియలే..

- 21రోజులుగా కానరాని కార్మికుల ఆచూకీ
- టన్నెల్‌లో నిరంతరాయంగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్
- సహాయక చర్యల పురోగతిపై సమీక్ష

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 14, ప్రభాతార్త:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత 21రోజులుగా సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. రోబోలు రంగంలోకి దిగడంతో మరింత వేగంగా రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్నది. డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, శుక్రవారం సహాయక బృందాల ఉన్నతాధికారులతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. టన్నెల్ లోపల సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు ఆటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోకు అనుసంధానంగా ప్రత్యేకమైన యంత్రాలను ఉపయోగించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో 30హెచ్‌పీ సామర్థ్యం గల లిక్విడ్‌రింగ్ వాక్యూమ్ పంపు, వాక్యూమ్ ట్యాంకుతో కూడిన మెషిన్‌ను సమర్థవంతమైన సహాయక చర్యల కోసం పంపినట్లు వెల్లడించారు. ఈ యంత్రాలు మట్టిని త్వరగా తొలగించేందుకు మరియు టన్నెల్ లోపల పనులను వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. మాన్యువల్ డిగ్గింగ్‌కు బదులుగా ఆటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోను వినియోగిస్తున్నారని, ఇది అధునాతన సాంకేతికతతో టన్నెల్ లోపల డిగ్గింగ్ ప్రక్రియను నిర్వహిస్తుందని తెలిపారు., డిగ్గింగ్ ప్రక్రియలో ఏర్పడే మట్టిని వేగంగా బయటకు తీయడానికి ఈ ప్రక్రియను ఏర్పాటుచేసినట్లు వివరించారు. వాక్యూమ్ ట్యాంకు ద్వారా వచ్చిన మట్టిని గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురదతో కూడిన మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలించవచ్చని వివరించారు. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం గల యంత్రాల వినియోగం ద్వారా సహాయక చర్యలను మరింత సమర్థంగా, వేగంగా పూర్తి చేయడానికి సహాయపడుతుందని తెలిపారు.ఆర్మీ,సింగరేణి మైన్స్ రెస్క్యూ టీమ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్,ర్యాట్ మైనర్స్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైడ్రా,అన్వి రోబోటిక్స్, దక్షిణ మధ్య రైల్వే, బృందాలు, సహాయక చర్యలలో పాల్గొంటున్నట్లు వివరించారు.



సహాయక చర్యల్లో రెస్క్యూ బృందాలు




సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న కలెక్టర్

## కోలాటం విజేతలకు బహుమతులు ప్రదానం



కోలాటం పోటీలలో ప్రథమ బహుమతి అందజేస్తున్న మాజీ సర్పంచ్ మల్లారెడ్డి

**ఉప్పునుంతల, మార్చి 14 ప్రభాతవార్త :** మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో జరుగుతున్న ఈ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కోలాటం పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న టీం లలో మొదటి బహుమతి సదగోడు గ్రామం నుంచి వచ్చినటీం కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతి అమ్రాబాద్, తృతీయ బహుమతి తెలకపల్లి మండలం కమ్మరెడ్డిపల్లి గ్రామం, నాలుగో బహుమతి లింగాల మండలం అంబటి పల్లి గ్రామం కైవసం చేసుకుంది,ఐదో బహుమతి బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామం వారు అందుకున్నారు. దాతలు మొదటి బహుమతి సదవోలు మాజీ సర్పంచ్ వంద్యాల మమత, మల్లారెడ్డి రూ.20 వేలు నగదు ప్రోత్సాహం అందజేశారు, ద్వితీయ బహుమతి బహుమతి పెద్దాపూర్ గ్రామానికి చెందిన సురేందర్ రావు రూ.15 వేలు అందజేశారు.తృతీయ బహుమతి పెద్దాపూర్ గ్రామానికి చెందిన జిల్లెల్ల నరేష్ రూ. 10 వేల నగదును అందజేశారు. కోలాటం పోటీల్లో పాల్గొన్న ప్రతిదీంకు కన్సోలేషన్ బహుమతి అచ్చంపేట ప్రాంత వాసి కాంట్రాక్టర్ ప్రతాప్ రెడ్డి పాల్గొన్న ప్రతి జట్టుకు అందజేశారు.

**కోలాహలంగా మారిన మామిళ్ళపల్లి:** మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగిన బ్రహ్మోత్సవాలతో మామిళ్ళపల్లి గ్రామం కోలాహలంగా మారింది. నేడు శనివారం వేకువజామున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, కార్యనిర్వాణా ధికారి నరసింహులు, పాలక మండలి సభ్యులు చలమల గణేష్ గౌడ్, ఎలుక స్వరూప సుదర్శన్ రెడ్డి,బుధగం శ్రీనివాస్ గౌడ్, చెవ్వ కృష్ణయ్య, కన్నోజు ప్రదీప్ ప్రసాద్, వేణుగోపాల్ రావు, సీనియర్ న్యాయవాది, వివిధ గ్రామాల చెందిన నాయకులు, భక్తులు, కోలాటం బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన పౌర్ణమి సేవ కార్యక్రమాలు



**ఆత్మకూరు, మార్చి 14 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో గల పాండురంగ స్వామి దేవాలయంలో పౌర్ణమి సేవా కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. పాండు రంగ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కుమ్మరి శేఖర్ ఆధ్వర్యంలో ప్రారంభమైన పౌర్ణమి సేవా కార్యక్రమాలు ఎల్లవేళలా నిరంతరాయంగా కొనసాగాలని ఆయన పేర్కొన్నారు. హోళీ పండుగ పర్వదినాన పౌర్ణమిని పురస్కరించుకొని ప్రారంభమయ్యే పౌర్ణమి సేవా కార్యక్రమాలకు గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు యుగంధర్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గద్దం భీమన్న, తదితలతో పాటుగా పలువురు పాల్గొనగా దేవాలయ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ జోషి ఆధ్వర్యంలో పౌర్ణమి సేవా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

## మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయడం సరికాదు

**కోయిలకొండ, మార్చి 14 ప్రభాతవార్త :** మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని సభా నుంచి సస్పెండ్ చేయడం సరికాదని జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకుడు, కొత్లాబాద్ మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వాస్తవాలు మాట్లాడితే సభ నుంచి సస్పెన్షన్ చేయడం చాలా దారుణం అన్నారు. ప్రతిపక్ష పార్టీలను శాసనసభ సమావేశాలకు ఆహ్వానించి అవమానించడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలు లేకుండానే శాసనసభ సమావేశాలను నడుపుకోవాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను నొక్కడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకత ను కాంగ్రెస్ పార్టీ మూటగట్టుకున్నదన్నారు. రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. పదవి లేనప్పుడు ప్రజా సమస్యలపై నోరు మెద పని కాంగ్రెస్ నేతలు పదవి ఇవ్వగానే ఇతర పార్టీల నేతలపై దుమ్మెత్తి పోయడం మంచిది కాదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 60 శాతం మందికి రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. రైతు భరోసా ఇంతవరకు రైతుల ఖాతాలలో పడలేదన్నారు. ఎకరా, రెండెకరాల వారికి మాత్రమే రైతు భరోసా వచ్చి మిగతా రైతులకు రైతు భరోసా రాకపోవడం ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.వరికి బోనస్ ఇంతవరకు వేయలేదు అన్నారు. ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని, హామీలపై నిలదీసే వారిని సభా నుంచి సస్పెండ్ చేయడం పనిగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం చేయాలి



సమస్యలపై మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

**అమరచింత, మార్చి 14 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని నాలుగో వార్డులో మరుగుదొడ్లు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల నాయకులు ఎస్ అజయ్ అన్నారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగో వార్డులో డ్రైనేజీలు నిర్మించకపోవడం వల్ల దోమలు ఈగలు వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వెంటనే డ్రైనేజీని నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కాలనీలో విద్యుత్ ఇనుప స్తంభాలు ఉండడం వల్ల వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే విద్యుత్ అధికారులు ఇనుప స్తంభాలను తొలగించాలని ఆయన విద్యుత్ అధికారులను కోరారు. వార్డులలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించిన కమ్యూనిటీ హాలుకు రహదారి లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. అలాగే పట్టణంలో బస్తి దవఖాన ఏర్పాటు చేయాలని డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందిని ఏర్పాటు చేయాలనిఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ శ్యాంసుందర్, బుచ్చన్న ,భక్తరాజ్, వినోద్ ,నిశాంత్ కుమార్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హోలీ కేరింతలలో అంగన్వాడి గుడ్లు!



అంగన్వాడి కేంద్రాలలోని గుడ్లు

**వీపనగండ్ల, మార్చి 14 ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలో హోలీ కేరింతలలో యువతీ యువకులు అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించిన గుడ్లను ఒకరిపై ఒకరు కొట్టుకొని సంతోషాలను వ్యక్తం చేసుకున్నారు. అయితే ఈ సంతోషాలు ఒకవైపు ఉంటే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు గర్భిణీలకు ఇచ్చే పౌష్టికాహారంతో పాటు గుడ్లను కూడా పంపిణీ చేస్తూ ఉంటారు. అయితే ఈ పంపిణీ చేసిన టువంటి గుడ్లు కిరాణా కొట్టులో కూడా అమ్ముతుంటారని వాటినే మేము కొనుగోలు చేసి తీసుకువచ్చామని హోలీ ఆడే యువకులు తెలిపారు.గుడ్లతో ఒకరిపై ఒకరం విసురు కోవడానికి స్థానిక అంగడ్లలో కిరాణా కొట్టు గుడ్లు కొనుగోలు చేస్తున్నప్పుడు ఇవి ఇచ్చారని వాటిని కొని తీసుకొని వచ్చి హోలీసంబరాల్లో పాల్గొన్న యువకులు తెలిపారు. వాస్తవంగా ఈ గుడ్లను గర్భిణీలు కానీ పిల్లలు కు ఇండ్లలో కి ఇస్తున్న సందర్భంలో వారు వీటిని పౌష్టిక ఆహారంగా తింటున్నారా అనేది కూడా ఈ గుడ్లను చూసి ప్రశ్నార్థకంగా మారింది. అంగన్వాడీ సెంటర్లకు సైజు తక్కువ ఉన్న గుడ్లు ఇవ్వడంతో పాటు గుడ్ల యొక్క నాణ్యత సరిగ్గా లేదని భావన గర్భిణీలలో ఎక్కువగా ఉన్నది వీటిపై అంగన్వాడి అధికారులు సూపర్వైజింగ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆ గుడ్లను చూసినటువంటి గ్రామస్తులు అంగన్వాడి సెంటర్ లో ఉండే గుడ్లు హోలీ పండుగ జరుపుకునే యువకుల చేతిలోకి ఎట్లా వచ్చినవి అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో నవ కలశ తిరుమంజనం



**బిజినేపల్లి, మార్చి 14 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం భక్తి కార్యక్రమాలు అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా ఆస్థాన యజ్ఞాచార్యులు శ్రీమనారాయణా చార్యుల బృందం ఆద్వర్యంలో నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య ఉత్సవమూర్తులకు నవ కలశ స్థాపన తిరు మంజనం నిర్వహించారు. సాయంత్రం ఎదుర్కోళ్ల ఉత్సవం, హనుమ ద్వాహనంపై స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమాల్లో సందడి ప్రతాప్‌రెడ్డి, సందడి రామచంద్రారెడ్డి, కొర్త చంద్రా రెడ్డి, భాస్కరాచారి, చెన్నకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొని భక్తుల ఏర్పాట్లను, ఉత్సవ తీరును పర్యవేక్షించారు.

### తల్లిదండ్రుల-ఉపాధ్యాయ సమావేశాలను

# నేడు అన్ని పాఠశాలల్లో నిర్వహించాలి

**విద్యార్థుల విద్యా ప్రమాణాల అభ్యున్నతికి బాటలు వేసేలా ఉండాలి : నాగర్‌కర్నూల్ డీఇఓ రమేష్ కుమార్**



డీఇఓ రమేష్ కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి14 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం నిర్వహించే తల్లిదండ్రుల,ఉపాధ్యాయ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఇల్లు మరియు పాఠశాల జీవితాన్ని అనుసంధానించే కీలకమైన వారధిగా నిలిచేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రయోజనం చేకూర్చే సహకార భాగస్వామ్యాన్ని పెంపొందించే విధంగా ప్రతి పాఠశాలల్లో ఈనెల 15వ తేదీ శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలను విధిగా నిర్వర్తించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై తల్లిదండ్రులతో చర్చించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు తల్లిదండ్రులకు సలహాలను సూచనలను అందజేయాలని, వారి సలహాలు సూచనలను స్వీకరించాలని డిఇఒ రమేష్ కుమార్ సూచించారు. అదేవిధంగా పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో విధిగా చర్చించి, విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు విధిగా సమయానికి హాజరయ్యేలా, పరీక్షల రోజుల్లో దినచర్య కార్యక్రమాలను తల్లిదండ్రులకు సూచించా లన్నారు. 10వ తరగతి విద్యార్థులకు తల్లి దండ్రుల సమక్షంలోనే హాల్ టికెట్లను అందజేసిన పదో తరగతికి హాజరయ్యే విద్యా ర్థులు భయందోళనలకు గురి కాకుండా పరీక్షలకు ఎలా హాజరైతే పరీక్షలు సజావుగా రాయగలరు ఆ విధమైన అవగాహన తల్లిదండ్రుల సమక్షంలో చేపట్టాలని సూచించారు.ఒంటి పూట బడుల నిర్వహణలో సమయ పాలన విధిగా పాటించాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలను పాటించి అందించాలని, మండల విద్యాధికారులు తమ మండల పరిధిలోని పాఠశాలలను విధిగా సందర్శించి, పాఠశాలల సమయపాలనతో కొనసాగేలా పర్యవేక్షించాలని డీఈఓ రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం!



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపురం రాము

**ఆత్మకూరు, మార్చి14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న టువంటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రస్థాయిలో ఎండగట్టేందుకు ప్రతి కార్యకర్త కంకణం కట్టుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుకంబాలపురం రాము వెల్లడించారు.శుక్రవారం ఆత్మకూరుమండలంలోని తిప్పడంపల్లి గ్రామంలో జరిగిన బిజెపి నాయకుల ముఖ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగాని పాలన విధా నాలను ఇతరులపై నిడుతూ ప్రతినిత్యం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిపై ఆరోపణలు చేయడం ఆయన చేతకానితనానికి నిదర్శనంగా ఉందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ గ్రామ గ్రామాన బిజెపి జెండాఎగరేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా శనివారం మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ఆత్మకూరు మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్న విషయాన్ని ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించి అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు అశోక్ ,భూపాల్ యాదవ్, అధ్యక్షత వహించగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్‌గౌడ్ ,బిజెపి మక్తల్ నియోజకవర్గ నాయకులు రేచింతల శ్రీనివాస్ ,మని వర్ధన్ రెడ్డి ,తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ గణేష్ ఆశయాలను కొనసాగిస్తాం : సీపీఎం



మాజీ సర్పంచ్‌కు నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

**గద్వాల, మార్చి 14 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాడి చివరి వరకు పేదల పక్షాన నిలిచిన కామ్రేడ్ సింగరాజు గణేష్ ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు. శుక్రవారం గుండెపోటుతో మరణించిన మాజీ సర్పంచ్ భర్త కామ్రేడ్ గణేష్ భౌతికకాయానికి పార్టీ జెండాను ఉంచి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉండవల్లి మండలం ప్రాగటూరు గ్రామానికి చెందిన కామ్రేడ్ సింగరాజు గణేష్ గ్రామంలో భూస్వాములు చేస్తున్న దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జరుగుతున్న అవినీతిని వెలికి తీసి అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా పోరాడారని అన్నారు. పేద ప్రజల అండతో గ్రామంలో ప్రజా ప్రతినిధిగా తన భార్య కామ్రేడ్ రాధా గారిచేత పోటీ చేయించి, సిపిఎం సర్పంచ్ గా గెలిచారని అన్నారు. సర్పంచ్‌గా పనిచేసిన కాలంలో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడంలో కృషి చేశారని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎన్ని ప్రలోభాలు పెట్టిన పార్టీ నిర్ణయాలకు సిద్ధాంతాలకు కట్టుబడి నడుచుకున్న కామ్రేడ్ గణేష్ నేటి యువతరానికి, ప్రజాప్రతినిదులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. కామ్రేడ్ గణేష్ స్ఫూర్తితో జిల్లాలో మండలంలో దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా పీడిత ప్రజలను సమీకరించి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ జిల్లా కార్యదర్శి గౌస్ దేశ్, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహాం లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గద్వాల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరంజ్యోతి, జి.రాజు ఉప్పేరు నరసింహ, ఈదన్న, రమేష్ మద్దిలేటి, న్యాయవాదులు లక్ష్మణ్, కుమార్ నాయకులు వెంకటేశ్వర్లు, చెన్ రాయుడు, రాఘవేంద్ర యాదవ్, మంచాల నరసింహ, దానయ్య పార్టీ కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలి



మాట్లాడుతున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సూర్యం

**ఆత్మకూరు, మార్చి 14 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరోగ్యానికి రాములపై ఎక్కడికక్కడ గ్రామాల్లో ప్రజలు నాయకులను నిలదీయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కే సూర్యం విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని నందిమల్ల గ్రామంలో జరిగిన అమరచింత ఆత్మకూర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న చర్యల మూలంగా సమాజంలో తారతమ్య భేదాలు పెరుగుతున్నాయని నరేంద్ర మోడీ ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రి అయినప్పటికీ అంబానీ, ఆదరణ పెంచుకోవడానికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నాడని ఆయన తీవ్ర స్థాయిలో ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల ఆకలి తీర్చడంలో ఘోరంగా విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం గత శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఆరోగ్యానికి అమలుపై దృష్టి సారించి ప్రజా పాలన కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కార్మిక వర్గానికి న్యాయం చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వనపర్తి జిల్లా కార్యదర్శి హనుమంతు, అధ్యక్షత వహించగా కార్యక్రమంలో రాజన్న ప్రసాద్, సామేలు, ప్రేమరత్నం, వెంకటన్న,కురుమన్న తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడల్లో రాణించాలి

◆ ఎస్సై రామ్ లాల్ నాయక్



క్రీడాకారులకు షీల్డ్‌ను అందజేస్తున్న ఎస్సై

**చిన్న చింతకుంట,మార్చి 14 ప్రభాతవార్త:** నేటి యువత గ్రామీణ క్రీడల్లో రాణించాలని స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపారు. మండలంలోని కురుమూర్తి గ్రామంలో వీర హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి స్మారకార్థం నిర్వహించిన ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలను గురువారం మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి మూలమల్ల, రెండవ బహుమతి మక్తల్, మూడవ బహుమతి కురుమూర్తి, నాలుగవ బహుమతి పివిఆర్ క్లబ్ విజయం సాధించాయి. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు స్థానిక ఎస్సై రామ్‌లాల్‌నాయక్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. ఓటమికి కృంగిపోకుండాసాధనతో విజయం సాధించవచ్చని ఆయన సూచించారు. క్రీడాకారులలో ఐకమత్యాన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భాస్కర్ గౌడ్, రాజు నాయుడు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు మోహన్,తిరుపతిగౌడ్, రాములు, కబడ్డీ కోచ్ మల్లేష్, గ్రామస్తులు బలరాం, బాలస్వామి, మినీ గే బలరాం, కోట్ల అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సైదులు



**అయిజ, మార్చి 14 ప్రభాతవార్త :** పట్టణ పరిధిలో నివాస గృహ, వ్యాపార సముదాయలకు సంబందించిన ఇంటి పన్నులు, కొళాయి పన్నులు ఈ నెలాఖరు వరకు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పాడాలని మున్సిపల్ కమిషనర్ సి హెచ్ సైదులు తెలిపారు. శుక్రవారం పట్టణ పరిధిలో ఆర్ఓ లక్ష్మన్న ఆర్ఐ విజయ్ బిల్ కలెక్టర్ లతో వార్డులలో తిరుగుతూ ఇంటి పన్నులు వసూలు చేయించారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలో బలిజ పేట ఏరియాలో లావణ్య రాఘవ రెడ్డి గృహం కు సంబంధించి పది సంవత్సరాల ఇంటి పన్ను బకాయి చెల్లించనందుకు వారి నల్లా కనెక్షన్ తొలగించడం జరిగింది. అలాగే ఎక్కువ సంవత్సరాలు ఎక్కువ పన్ను బకాయి దారులపైదృష్టి సారించి పన్నులు వసూలు చేయాలనీ బిల్ కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 31 తరువాత పన్నుల బకాయిలపై అధిక మొత్తంలో పెనాల్టీ విధించబడుతుందని, పట్టణ ప్రజలు మీ యొక్క ఇంటి పన్నులు, నల్లా పన్నులు వెంటనే చెల్లించి బకాయిపై పెనాల్టీ పడకుండా చూసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా గల అన్ని మున్సిపాలిటీ లలో పన్నుల వసూలు వేగవంతం గా సాగుతుందని, మన అయిజ మున్సిపాలిటీ అన్ని మున్సిపాలిటిల కంటే ముందు ఉండేలా పట్టణ ప్రజలు చేతన్యవంతులై పట్టణాన్ని ముందంజలో ఉంచాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు నరేష్, వీరేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక

**టిజిఎంఎఫ్‌సి చైర్మన్, పిసిసి ఉపాధ్యక్షులు ఒబెదుల్లా కొత్వాల్**



ఇఫ్తార్ విందులో పాల్గొన్న కొత్వాల్

**మహబూబ్‌నగర్, మార్చి 14 ప్రభాతవార్త:** ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ ప్రాంగణంలోని రహమత్ మజీద్ వద్ద తయ్యాబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం పండ్లు స్వీకరించారు. నాయకులు అవెజ్, ఇమ్రాన్, అక్బర్,అజ్మాత్‌అలి,జహీర్, వివిధపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో రైతు మృతి

**నారాయణపేట టౌన్, మార్చి14 ప్రభాతవార్త :** గుండెపోటుతో యువ రైతు మృతి చెందిన సంఘటన వత్తుగుండ్ల గ్రామంలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించి గ్రామస్తులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దామరగిద్ద మండలం వత్తుగుండ్ల గ్రామానికి చెందిన కొత్త మలే మాణిక్యప్ప (35) శుక్రవారం మధ్యాహ్నం తన వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా హార్ట్ స్ట్రోక్ రావడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్న వయసులో కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడం జీర్ణించుకోలేని విషయమంటూ తోటి మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతునికి ఇద్దరు కుమారులు మహేష్, గణేష్ ఉన్నారు. ప్రస్తుతం ఇద్దరు నారాయణ పేట శ్రీసాయి ఇంగ్లీషు మీడియం స్కూల్లో చదువుతున్నారు. మృతునికుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

**మహ్మదాబాద్, మార్చి 14 ప్రభాతవార్త :** మండల పరిధిలో ముందలి తండా గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం ముందలి తండా సమీపంలో గుర్తు తెలియని వృద్ధ మహిళా మృత దేహం ఉన్నట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. గత నాలుగు రోజుల కిందటమృతి చెంది ఉండవచ్చని మృతదేహాన్నిమహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించినట్లు అయన తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పరీక్షల్లో సమయపాలన ముఖ్యం



ప్యాడ్లు అందజేస్తున్న దృశ్యం

**జడ్చర్ల, మార్చి13 ప్రభాతవార్త:** ప్రవేశ పరీక్షలల్లో రాణించాలంటే సమయపాలన ఎంతో ముఖ్యమనీ సీనియర్ సూపరింటెండెంట్, రాష్ట్ర సి ఎస్ సి కోర్టు హైదరాబాద్, సామాజిక నాయకురాలు పీవీపీ అంజలి కుమారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిలలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పష్టమైన లక్ష్యం సాదించాలన్న తపన, భిన్నమైన ఆలోచనలుఉంటే అనుకున్నది అనుకున్నట్లు సాధించవచ్చున్నారు. ముందు చదువు గొప్పతనం ఏమిటో గుర్తించుకోవారన్నారు. ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించడంతో పాటు బాషా నైపుణ్యాలు, బావ వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. హైదరాబాద్ ఎస్ఆర్ డిజి స్కూల్ ప్రిన్సిపాల్ వేమూరి రాధారాణి మాట్లాడుతూ విద్యార్థులు అంకిత భావం, పట్టుదలతో కృషి చేస్తే ఏరంగంలోనైనా విజయం సాధించవచ్చని తెలిపారు.లక్ష్యం లేకుండా గమ్యం చేరుకోలేమన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ణయించుకొని దిన్ని సాదించెందుకు ప్రత్యేక ప్రణాళికతో చదవాలన్నారు.విద్యార్థుల్లో ప్రతిభ ఉన్న, క్రమ శిక్షణతో సాధన చేస్తేనే ఆశించిన ఫలితం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మన సేవా సమితి అధ్యక్షులు వేణుగోపాల్, తబసుమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాయకులు, ముస్లిం పెద్దలు

**మద్దూర్, మార్చి 14 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని భూనీడు గ్రామంలో శుక్రవారం రోజు ముస్లింలకు జామ కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోట్ల మహేందర్ రెడ్డి ఇఫ్తార్ విందు ముస్లిం సోదరులకు ఇచ్చారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తే ఎంతో పుణ్యం దొరుకుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నరహరి గౌడ్,శ్రీనివాస్‌యాదవ్,ముస్లిం పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాకు 39 మంది నూతన జూనియర్ లెక్చరర్స్

**వనపర్తి క్రైమ్, మార్చి 14 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోని 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు గాను 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు 39 మంది నూతన జూనియర్ లెక్చరర్స్ అలాట్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య తెలిపారు. వీటిలో కెమిస్ట్రీ7,ఇంగ్లీష్6, బాటని5, హిస్టరీ5, జువాలజీ4, ఫిజిక్స్3, మ్యాథ్స్ 2, తెలుగు2, హిందీ2, ఎకనామిక్స్2, కామర్స్1 లెక్చరర్లు ఉన్నారని వివరించారు. నిన్నటి వరకు వివిధ కళాశాలలో 25 మంది నూతన జూనియర్ లెక్చరర్స్ జాయిన్ అయినట్లు, మిగిలిన 14 మంది రెండు, మూడు రోజుల్లో జాయిన్ అవుతారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య తెలిపారు. నూతన జూనియర్ లెక్చరర్స్ కి స్వాగతం పలుకుతూ, వారు రావడం శుభ పరిణామమని, ఇంటర్మీడియట్ కళాశాలలు కొత్త లెక్చరర్స్ తో కళకళలాడుతున్నట్లు డిఐఈ ఓ తెలిపారు.


హోలీ వేడుకలో రెడ్ క్రాస్ సభ్యులు, చిన్నారులు


హోలీ సంబరాల్లో పాల్గొన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి


హోలీ పండుగ సందర్భంగా క్రికెట్ ఆడి గెలిచిన ఉపాధ్యాయులు


అమరచింత హోలీ వేడుకలో చిన్నారులు

**మహబూబ్‌నగర్, మార్చి 14, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని ఏనుగొండలో ఉన్న సన్నిధి ఆశ్రమం లో శుక్రవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రెడ్ క్రాస్ మహబూబ్‌నగర్ చైర్మన్ డాక్టర్ లయన్ నటరాజ్, మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ ఎ. శ్రీహరి, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్రశేఖర్, తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (జూడా) రాష్ట్ర ప్రతినిధి నవదీప్ సన్నిధి సిబ్బంది, విద్యార్థులు హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సందర్భంగా విద్యార్థులు కేరింతలు కొడుతూ ఆనందోత్సహాల మధ్య పెద్ద ఎత్తున నృత్యాలు చేశారు. హోలీ వేడుకల నిర్వహణకు సహకరించిన లయన్ శ్రీహరిని ప్రత్యేకంగా అభినందించారు.

**గద్వాల, మార్చి 14 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హోలీ పండుగ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డికి పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్‌లు రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కూడా రంగులు పుస్తూ మీ జీవితం కూడా అన్ని రంగుల లాగే ఆనందంగా, అందంగా రంగులమయం కావాలని కోరుకుంటూ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నాగేందర్ యాదవ్, శ్రీనివాసులు ముదిరాజ్, తుమ్మల నర్సిములుయాదవ్, నరహరి శ్రీనివాస్‌లు, నెమలి కంటి రామంజనేయులు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత, మార్చి14 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని జగన్ వాడ, శివాజీ నగర్, బీసీ కాలనీ, తిరుమల వీధి, గాంధీనగర్, శ్రీకృష్ణ నగర్ శుక్రవారం హోలీ వేడుకల సందర్భంగా ఉదయం నుండి మహిళలు, యువకులు, పిల్లలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనంద ఉత్సహాలతో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. అలాగే ఆయా వీధిలోకి సంబంధించిన యువకులు మోటార్ బైకులతో ర్యాలీ తిరుగుతూ యువకులు కేరింతల కొడుతూ రంగులు చల్లుకుంటూ డాన్సులు చేస్తూ హోలీ వేడుకలను ఘనంగా జరిగాయి.

**వీపనగండ్ల, మార్చి 14 ప్రభాతవార్త:** హోలీ కేరింతలలో యువతి యువకులు తమ సంతోషాలను వ్యక్తం చేసుకుంటూ ఘనంగా హోలీ పండుగ ఉత్సవాలను జరుపుకున్నారు. శుక్రవారం హోలీ పండుగ పర్వదినాన్ని వీపనగండ్ల మండల కేంద్రంలో యువకులు పెద్ద ఎత్తున ఉదయము వీధుల్లోకి చేరి వివిధ రకాల కలర్లతో మీద వేద జల్లుకుంటూ తమ ఆనందాలను వ్యక్తం చేసుకున్నారు. వసంత శశిర ఋతువులో వచ్చే ఈ హోలీ పండుగ సంతోషాలతో జరుపుకున్నారు. అయితే ఈ హోలీ పండుగకు ఒక ప్రత్యేకమైనటువంటిపండుగ అనేకమంది యువతి యువ కులు వివిధ రకాలైనటువంటిగొడవలతో దూరమవుతున్న సందర్భంలో ఈరోజు అందరూ సంతోషాన్ని పంచుకొని దగ్గరవుతుంటారు. అంతేగాక వీధుల్లో ఉండే అనేకమంది గృహిణులు కూడా ఈ మధ్యకాలంలో రోడ్లపైకి వచ్చి హోలీ పండుగను సంబరాలతో కలర్లు వెదజల్లుకొని చేసుకుంటారు. ఈ రకమైన టువంటి సంతోషాన్ని ఇచ్చేటువంటి హోలీపండుగ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ మరీ మరీ చేసుకుంటూ నెమరు వేసుకుంటారు. ఒకరికి ఒకరు దగ్గరవుతుంటారు. ఇది హోలీ పండుగకుండే ప్రత్యేకత.

**పెబ్బేరు, మార్చి 14 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలో హోలీ పండుగ సందర్భంగా పెబ్బేరు ఉపాధ్యాయులు, శ్రీరంగాపురం ఉపాధ్యాయులు మధ్య క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్లో పెబ్బేర్ ఉపాధ్యాయుల టీంఘన విజయం సాధించారు. ఉమ్మడి పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ హోలీ సంబరాలలో ఉమ్మడి మండల ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ఆత్మకూరు, మార్చి 14 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం హోలీ సంబరాలను చిన్నా పెద్ద తేడా లేకుండా ఘనంగా జరుపుకున్నారు. ప్రధానంగా ఆత్మకూర్ పట్టణంలో ఉదయం నుంచి యువతీ యువకులు తరతమ్య భేదం లేకుండా ఒకరిపై ఒకరురంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హోలీ సంబరాలను జరుపుకున్నారు. హోలీ పండుగను పురస్కరించుకొని ఆత్మకూరు పట్టణంలోషాపులన్నీ బందు చేయడంతో నిర్మానుష్యంగామారిపోయింది. హోలీపండుగపర్వదినాన్ని పురస్కరించుకొని ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆత్మకూరు ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో పట్టణంలోప్రత్యేక పోలీసుగాలింపు చర్యలు నిర్వహించారు.

**బిజినేపల్లి, మార్చి14 ప్రభాతవార్త:** మండలంలోని హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. అన్ని గ్రామాలు గల్లీలు రంగులద్దుకున్నాయి. చిన్నాపెద్దా తేడా లేకుంగా అందరూ రంగులు పూసుకుని ఉత్సాహంగా ఆడిపాడారు. పలు ప్రాంతాల్లో హోలీ వేడుకల్లో రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరి జీవితం రంగుల మాయం కావాలని ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఆనంద ఉత్సాహాల మధ్య ఘనంగాజరుపుకున్నారు. రంగులు జల్లు కొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సోదర, స్నేహ భావంతో ఒకరి నొకరు ఆలింగనం చేసుకున్నారు. డప్పు వాయిద్యాలు, మేళతాళాలు వాయి స్తూ నృత్యాలు చేశారు. మారుమూల గిరిజన తండాల్లో సైతం హోలీ వేడు కలు ఘనంగా జరుపుకొన్నారు. సహజ సిద్ధమైన రంగులు నీటిలో కలిపి ఆరోగ్యకరంగా హోలీ జరుపుకున్నారు.

# హోలీ

**హోలీ పండుగ సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా పల్లెలు పట్టణాలు తేడా లేకుండా చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరూ రంగుల పండుగలో మునిగితేలారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, నృత్యాలతో, పాటలతో హోలీ ఉత్సవాలను ఆనందంగా జరుపుకుంటున్నారు. హోలీకా దహనం తర్వాత హోలీ వేడుకలు మరింత ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. పట్టణాలతోపాటు గ్రామాల్లోనూ ప్రజలు పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు.**


హోలీ వేడుకల్లో నారాయణపేట జిల్లా అధికారులు

**ఉప్పునుంతల, మార్చి 14 ప్రభాతవార్త:** మండలంలో శుక్రవారం ఘనంగా రంగేళి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. గురువారం రాత్రి కామ దహనం చేశారు. వేకువ జామున యువకులు వివిధ రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

**మక్తల్, మార్చి 14 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ శుక్రవారం హోలీ పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలోని తన నివాసంలో ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి కుటుంబ సభ్యులతో కలిసి రంగులు చల్లుకొని హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఆయన నివాసానికి చేరుకొని హోలీ జరుపుకున్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యేతో పాటు ప్రజలు హోలీ సంబరాలు జరుపుకొని ఆనందం పంచుకున్నారు. అన్నిగ్రామాల్లోనూ హోలీసందర్భంగా ఉదయం నుంచి కోలాహల వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం నుంచిసమీపంలోని పసుపుల, నారద గడ్డక్షేత్రాలకుప్రజలుతరలివెళ్లినదిస్నానంఆచరించి దైవదర్శనం చేసుకున్నారు.

**ఇటిక్యాల, మార్చి 14 ప్రభాతవార్త :** హోలీ పండుగ సందర్భంగా శుక్రవారం పండుగను పురస్కరించుకొని గ్రామాలలో యువత చిన్నారులు రంగులు చల్లుకొని ఆనందంగా హోలీ వేడుకలను జరుపుకు న్నారు. ఎరవల్లి మండల పరిధిలోని కొండేరు గ్రామంలోమండల కాంగ్రెస్‌పార్టీ ఉపా ధ్యక్షుడు వెంకటేష్‌గ్రామ సమీ పంలో ఉపాధి హామీ కూలీలు పనులు నిర్వహిస్తుండగా అక్కడికివెళ్లి వారితో కలిసి రంగులు చల్లుకొని హోలీ వేడుకల ను ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలోఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ శాలన్న, నరేష్, అశోక్ కుమార్, బీమపల్లి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

**మహ్మదాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా శుక్రవారం రోజు హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. అలాగే మహమ్మదాబాద్ మండల కేంద్రంతో పాటు మండలపరిధిలోని వెంకటరెడ్డిపల్లి, కంచన్పల్లి, ముకంబాద్, చౌదర్పల్లి, గాదిరాల్, నంచర్ల తదితర గ్రామాలలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగితేలారు. అలాగే మండల కేంద్రంలో కూడా చిన్నారులు మోదుగు పువ్వులను సేకరించి వాటితో తయారుచేసిన రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా యువజన సంఘాల సభ్యులు, పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, మార్చి 14 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో, ఎస్పి కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీసులతో కలిసి హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుండి సాయుధ పోలీసులతో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బంగ్లాకు స్వయంగా వెళ్లి కలెక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలీస్ అధికారులకు సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచారు. అనంతరం ఎస్పి కార్యాలయానికి చేరుకొని ఎస్పీ పోలీస్ సిబ్బందితో కలిసి ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ, పోడి రంగులు చల్లుతూ సందడి చేశారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీసులకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపి రంగుల మాయం చేయాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ సంబరాల్లో ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్సై శివశంకర్, ఎస్ఐలు నరేష్, రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**నారాయణపేట పట్టణంతో...** పాటు దామరగిద్ద తదితర గ్రామాల్లో హోలీ పండుగ వేడుకలను ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్న పెద్ద తారతమ్యం లేకుం డా ఒకరినొకరు రంగులు వేసుకుంటూ ఆనందోత్సవాల మధ్య పండుగ వేడుకలను జరుపుకున్నారు. అంతకు ముందు రోజు గ్రామ పెద్దల సమక్షంలో కామ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్, మార్చి 14 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలో హోలీ పండుగ సంబరాలను చిన్నలు, పెద్దలు అని తేడా లేకుండా అందరూ ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా కేరింతలు కొడుతూ రంగులతో హోలీ పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా శ్రీరంగాపూర్ మండల లోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులతో శ్రీహరి రాజు ఆధ్వర్యంలో హోలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. అదేవిధంగా తాటిపాముల జానంపేట గ్రామాలలో కూడా హోలీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది.

**చిన్న చింతకుంట, మార్చి14 ప్రభాతవార్త:** భారత సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే హోలీ పండుగను మండల వ్యాప్తంగా ప్రజలు సంతోషంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఉదయం నుంచి చిన్నారులు రంగులు చల్లుకుంటూ సరదాగా గడిపారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో మహిళలు, చిన్నారులు, యువకులు, రంగులు చల్లుకుంటూ కేరింతలతో హోలీ పండుగను హుషారుగా జరుపుకున్నారు. మండలంలోని లాల్‌కోట, బండర్‌పల్లి, నెల్లికొండి, పల్లమర్రి, వడ్డేమాన్, చిన్న వడ్డెమాన్, ఎదులాపూర్, చిన్నచింతకుంట, కురుమూర్తి, అమ్మాపూర్, గూడూర్, ఉంద్యాల, అల్లిపూర్‌తదితరగ్రామాలలోహోలీపండుగను సంతోషంగా జరుపుకున్నారు.

**కృష్ణ, మార్చి 14 ప్రభాతవార్త:** హిందువులు జరుపుకునే పండుగలలో ముఖ్యమైన పండుగ హోలీ ఒకటి. ఇది ప్రతి సంవత్సరం పాల్గుణమాసం పౌర్ణమి రోజు వసంతకాలంలో జరుపుకుంటారు. ఈ పండుగను ప్రేమ, ఐక్యత, సంతోషానికి సంకేతంగా భావిస్తారు. ఈ హోలీ పండుగ సందర్భంగా గురువారం రాత్రి కామదహనం చేసి, మరుసటి రోజు పరస్పరం రంగులు పూసుకుంటూ గుడెబల్లూరులోని బోయినిగేరి యువకులు ఉత్సాహంగా హోలీ పండుగను జరుపుకున్నారు.

**మాగనూరు, మార్చి 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శుక్రవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ రంగుల పండుగగా పిలువబడే హోలీ పండుగ, హిందువులకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండుగ. వసంత ఋతువు ఆగమనం సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. హోలీ పండుగ చెడుపై మంచి యొక్క విజయం, శీతాకాలం ముగిసి వసంత ఋతువు రాక, సంతోషం, ఆనందం, సామాజిక సామరస్యం యొక్క చిహ్నం. పూర్వం హోలీ పండుగనాడు చర్మం, కళ్ళకు హాని కలిగించని సహజసిద్ధమైన రంగులను వాడేవారు.


హోలీ సంబరాల్లో పాల్గొన్న యువత


వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో హోలీ సంబరాలు


కొండేరులో ఉపాధి హామీ కూలీలతో కలిసి హోలీ సంబరాలు


హోలీ సంబరాల్లో కలెక్టర్ దంపతులు

## ఘనంగా హోలీ సంబురాలు













**కల్వకుర్తి, మార్చి 14 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంతో మండలంలో అన్ని గ్రామాల్లో హోలీ సంబురాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉదయం నుంచి గ్రామస్తులు చిన్న, పెద్ద అనే తేడా లేకుండా రంగులు చల్లుకున్నారు. డీజే సౌండ్స్ ముందు నృత్యాలు చేసుకుంటూ హోలీ సంబురాల్లో మునిగి తేలారు. అదే విధంగా సోమవారం కల్వకుర్తి పట్టణంతో పాటు మండలంలో ఆర్యవైశ్య మహాసభ, వాసవీక్లబ్, అవోపా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం నుంచి కల్వకుర్తి పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట బైక్ ర్యాలీ నిర్వహించి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని డీజే ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, ఆర్యవైశ్య సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





**పెబ్బేరు, మార్చి 14 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీలో శుక్రవారం హిందూ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా హోలీ పండుగ నిర్వహించారు. భిన్న సంస్కృతులు సాంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప సందేశాత్మక చరిత్రాత్మక వేడుక హోలీ పండుగ అని హిందూ జాతుల సభ్యులు పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా చిన్నపెద్ద తేడా లేకుండా అందరూ కలిసి భిన్నత్వంలో ఎక్యత్వాన్ని చాటుతూ హోలీ పండుగ జరుపుకోవడం సంతోషామని పేర్కొంటూ మిత్రులతోకలిసి మెలిసి జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ జాగ్రత్త సభ్యులు, నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

**లింగాల, మార్చి 14 ప్రభాతవార్త:** హోలీ పండుగను పురస్కరించుకుని లింగాల మండల వ్యాప్తంగా హోలీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం రాత్రి కామదాహనం చేసి శుక్రవారం ఉదయం నుంచి వివిధ కూడలీలో చిన్నారులు, యువతీ, యువకులు తేడా లేకుండా హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఇలా ప్రతి ఒక్కరూ రంగులు చల్లుకుంటూ సంతోష వాతావరణంలో హోలీ పండుగ జరుపుకున్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

- కన్నుల పండువగా ఠాగూర్ స్కూల్ ఆరో వారికోత్సవం
- వార్షికోత్సవానికి హాజరైన పలువురు ప్రముఖులు
- చిన్నాలకు మెమొంటోలు అందజేసి ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్


ప్రతిభ కనబర్చిన చిన్నారులకు మెమొంటోలు అందజేస్తున్న దృశ్యం

**భూత్పూర్, మార్చి14 ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ఠాగూర్ మెమోరియల్ స్కూల్ ఆరో వార్షికోత్సం గురువారం ఘనంగా జరిగింది. వార్షికోత్సవానికి ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బిలక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ గొడుగు వెంకటయ్య నేతృత్వంలోని ఠాగూర్ మెమోరియల్ స్కూల్ ఆరు వసంతాలు ఎన్నో విజయాలు సాధించుకుని దిగ్విజయంగాపూర్తి చేసుకుని ఏడో వసంతంలోకి అడుగిడుతోందన్నారు. పాఠశాల అనతికాలంలోనే ట్రస్మాలో మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు. సామాజిక స్పృహతో ముందుకు వెడుతున్నకరస్పాండెంట్ గొడుగు వేదాంతం వెంకటయ్య స్కూల్ హెచ్ఎంకె చాముండేశ్వరి సహకారంతో పాఠశాలను ప్రగతి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. సామాజిక సేవలో భాగంగా తక్కువ పీజుతో విద్యార్థులకు ఎక్కువజ్ఞానాన్ని అందించేందుకు కృషిచేస్తున్నారని అన్నారు. వార్షికోత్సవంలో పాల్గొన్న విశిష్ట అతిథులుగా పాల్గొన్న భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మాట్లాడుతూ పాఠశాల కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్య విద్యా రంగంలో ప్రవీణులని పేర్కొన్నారు. తనచిన్నతనం నుంచి వెంకటయ్య విద్యా, విజ్ఞానంలో తన అపార అనుభవంతో విద్యార్థుల్ని ఉత్తమోత్తములుగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు రాజకీయ పరిణిత కల్గిన మహోన్నత వ్యక్తి వెంకటయ్య అని పేర్కొన్నారు. తన రాజకీయ ఎదుగుదలకు పరోక్షంగా వెంకటయ్య సహకారమందిస్తున్నారని అన్నారు. ఠాగూర్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో మెలుగుతున్నారని, చిన్నారులు చక్కటి ప్రతిభను కనబరుస్తున్నారని పేర్కొన్నారు. చిన్నారుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు తనను ఎంతగానో ముగ్దుల్ని చేశాయన్నారు. కార్యక్రమంలోపాల్గొన్న ప్రభుత్వ వార్డెన్ సనాతన బాల స్వామి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ప్రొఫెషనల్ కళాకారులుగా సాంస్కృతిక కార్యక్రమాల్లో నృత్యాలు చేశారని, ఇంత చక్కటి కార్యక్రమానికి తనను ఆహ్వానించిన పాఠశాల కరస్పాండెంట్ గొడుగు వేదాంతం వెంకటయ్య, హెచ్ఎం కాద్లూర్ చాముండేశ్వరిలకు ప్రత్యేక అభినందలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, భూత్పూర్ న్యూ ఎరా టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ వెంకట్ క్రాంతికుమార్ మాట్లాడుతూ విద్యారంగంలో గొడుగు వెంకటయ్య ఎంతో అపార అనుభవం కల్గిన వ్యక్తి అని అన్నారు. స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్‌గౌడ్, రేకులపాటి భూపతిరెడ్డి, రాంరెడ్డి, కిట్టురెడ్డి, వడ్డే శ్రీనివాసులు, మొల్గర వెంకటేష్, మధుతో పాటు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు. సాంస్కృతి కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ మెమొంటోలు అందజేశారు.

**ఆకట్టుకున్న స్కూల్ చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు:** వార్షికోత్సవ కార్యక్రమంలో స్వాగత నృత్యగీతం పలువురిని ఆకట్టుకుంది. స్వాగత నృత్యంలో అంకిత, భవ్యశ్రీ, హర్షిక, రిషిత, కార్తీక అద్భుతంగా ప్రదర్శించారు. నర్సరీ, ఎల్‌కేజీ చిన్నారుల వెల్‌కం గీతం ఎంతో చూడముచ్చటగా ఉండి ఆకట్టుకుంది. శివ ధనుస్సు, టేబుల్ కామెడీ పలువురిని కడుపుబ్బ నవ్వించాయి. జానపద గీతాలు ప్రేక్షకుల్ని ఇట్టే కట్టిపడేశాయి. ముఖ్యంగా హర్షిక, భవ్యశ్రీల 'దేకు,. దేకు., ధిమి ధిమి.. అనే ఫోక్‌సాంగ్స్ పలువురిని చప్పట్లు కొట్టించాయి. భాను అక్షయ, అవంతికలరాను బొంబయికి.. పలుగు రాళ్ల అనే ఫోక్ సాంగ్స్ పలువురిని సీట్లకు కట్టిపడేశాయి. సాంగ్స్ కొరియాగ్రాఫర్ కాద్లూర్ సృష్టిని పలవురు అభినందించారు. మూడు గంటల సాంస్కృతిక కార్యక్రమాల ఆద్యంతం చూడ ముచ్చటగా సాగాయి.









## జోగిపేటలో ఘనంగా హోలీ పండగ



బృందావన్ కాలనీలో హోలీపండగ జరుపుకున్న కాలనీవాసులు

**జోగిపేట, మార్చి 14, ప్రభాతవార్త:**
జోగిపేటలో హోలీ పండగను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కామదహనం కార్యక్రమం బుధవారంరాత్రి చేపట్టినప్పటికీ హోలీ పండగను మాత్రం శుక్రవారం జరుపుకున్నారు. హోలీ పండగ సందర్భంగా చిన్న పెద్ద అనే తేడాలేకుండా ఉదయంనుంచే వీధులన్నీ రంగులమయంగా మారిపోయాయి. వీధివీధిలో చిన్నారులు ఎక్కువగా రంగులు చల్లుకొని హోలీ పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. జోగిపేటలో ధార్మిక సేవసంస్థ ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ వద్ద వేదిక ఏర్పాటుచేసి ప్రకృతిసిద్ధమైన రంగులతో అన్నిపార్టీల నాయకుల మధ్య హోలీ పండగను జరుపుకోవటంతోపాటు హోలీ పండగ ప్రత్యేకతను ప్రజలకు వివరించారు. అలాగే కాంగ్రెస్, బిజెపి నాయకులు జోగిపేటపట్టణంలో ప్రధాన రహదారులగుండా తిరుగుతూ రంగులుచల్లుకుంటూ హోలీ పండగను జరుపుకున్నారు. పట్టణంలోని బృందావన్‌కాలనీలో కాలనీవాసులంతా ఆడామగా, చిన్నాపెద్దా అంతాకలసి హోలీపండగను జరుపుకున్నారు. ధార్మికసేవా సంస్థవారు జోగిపేటపట్టణంలోని పోలీస్‌స్టేషన్‌కువెళ్లి వారికి హోలీ శుభాకాంక్షలు తెలపటంతోపాటుగా వారిక రంగులుపూసారు. ఈ హోలీ పండగ అందరి కలలను సాకారంచేయాలని పలువురు అభిలషించారు.

## ఘనంగా హోలీ సంబరాలు



హోలీ పండుగను జరుపుకుంటున్న యువకులు

**చిన్నశంకరంపేట, మార్చి 14, ప్రభాతవార్త:**
మండలవ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఒకరికి ఒకరు రంగులుచల్లుకుంటూ సందడిచేశారు. గురువారం హోలీపండుగ సందర్భంగా ఉదయంనుంచే యువతీయువకులు, విద్యార్థులు వీధుల్లో రంగులుచల్లుకుంటూ ఒకరికొకరు పూసుకుంటూ కేరింతలుకొడుతూ ఆనందంగా హోలీ పండుగను జరుపుకున్నారు.

**హవేలిఘనపూర్‌లో...**
హవేలిఘనపూర్ మండలవ్యాప్తంగా ఆయాగ్రామాలలో బుధవారంరాత్రి కామదహనంచేశారు. యువకులు, చిన్నారులు ఒకరికొకరు రంగులుపూసుకొని హోలీసంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు, యువకులు హోలీ కేరింతలతో అంగరంగవైభవంగా జరుపుకున్నారు.

## చేర్యాలలో అంబరాన్నంటిన హోలీ సంబరాలు



చేర్యాలలో హోలీ సంబరాలు జరుపుకుంటున్న చిన్నారులు, యువకులు

**చేర్యాల, మార్చి 14, ప్రభాతవార్త:**
చేర్యాలమండలంలో హోలీసంబరాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సాహాలమధ్య శుక్రవారం చిన్నారులు, యువతీయువకులు, మహిళలు, పెద్దలందరు ఉత్సాహంగా హోలీ వేడుకల్లో మునిగిపోయారు. పల్లె, పట్టణాల్లో ఏవీధుల్లో చూసినా చిన్నారుల హోలీవేడుకలు కనువిందుచేశాయి. చిన్నా, పెద్దా తేడాలేకుండా రంగులుచల్లుకుంటూ ఆనందాలలో మునిగి తేలిపోయారు. ఈ ఉత్సవాల్లో ఆవుశర్ల చంద్రమౌళి, నాయకపు గంగాధర్, పాశికంటి నాగరాజు, చింతల అశోక్, తాడెం ప్రశాంత్, బూనాద్రి కిషన్, రాళ్ళబండి భాస్కర్, చంద శ్రీకాంత్, కాసుల భరత్, బొంగోని భాస్కర్ తదితరులు ఉన్నారు.

## బసవేశ్వరాలయంలో హోలీ సంబరాలు



బసవేశ్వర ఆలయం వద్ద కామదహనం చేస్తున్న వీరశైవులు

**సదాశివపేట, మార్చి 14, ప్రభాతవార్త:**
పట్టణంలోని శ్రీ మహాత్మా బసవేశ్వరుడి ఆలయ ఆవరణలో వీరశైవలింగ సమాజం ఆధ్వర్యంలో హోలీవేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం తెల్లవారుజాము 5గంటలకు కామదహనంచేసి బసవేశ్వర మందిరంలో పూజా కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు నిర్వహించి రంగులుచల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలిపుతూ ఉత్సవాన్ని ఉత్సాహంగాజరుపుకున్నారు. కార్యక్రమంలో కార్యనిర్వాహఖఅధ్యక్షులు అన్నిశెట్టి జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు న్యావాది వీర మహేందర్, సమాజ సభ్యులు అన్నిశెట్టి రాచప్ప, కాశెట్టి రమేష్, సిందోల్ రవి, బిక్కనూరు సురేష్, దేశెట్టి శేఖర్, మోకిలా శేఖర్, షాబాద్ వీరన్న, దుద్దాల విశ్వనాథ్, ప్రవీణ్, లోకేష్, మల్లేశం, వీరు,వైద్యనాథ్, నర్సింలు, నాగు పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో ఎమ్మెల్సీ దంపతులు

**రామచంద్రాపురం, మార్చి 14, ప్రభాతవార్త:**
హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి, కుటుంబ సభ్యులతోకలిసి రామచంద్రాపురం కాలనీవాసులతో రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా ప్రజలకు అంజిరెడ్డి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



హోలీ వేడుకలు జరుపుకుంటున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు

# శనిగరం ప్రాజెక్టు కాలువలు పూడ్చిన పలువురు గ్రామస్థులు



శనిగరం ప్రాజెక్టు కాలువలు పూడ్చిన వేసిన దృశ్యం

**కోహెడ, మార్చి 14, ప్రభాతవార్త:**
సాక్షాత్తు రవాణాశాఖమంత్రి పొన్నంప్రభాకర్‌గౌడ్, జిల్లాకలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి చెప్పినా గ్రామస్థులు పట్టించుకోవడంలేదు. ఇటీవల పర్యటనకువచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు కోహెడ మండలనవింజపల్లి, రాంచంద్రాపూర్ రైతులు తమ పంటలు ఎండిపోతున్నాయని శనిగరం ప్రాజెక్టు నుంచి మోయతుమ్మెదవాగుద్వారా విడుదలచేయాలని వినతిపత్రం అందించారు. మంత్రి ఆదేశాలతో స్పందించిన జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ ఈఈ,డీఈకి పంటలు ఎండకుండా తక్షణమే నీటిని విడుదల చేయాలని ఆదేశాలిచ్చారు. కానీ మా ఊరు ప్రాజెక్టు నుంచి ఇతరగ్రామాలకు నీటిని విడుదల చేయమని బిఆర్‌ఎస్ నాయకులు నీరువచ్చే కాలువలలో బండ రాళ్లు, మట్టినివేసి కాలువలు పూడ్చివేశారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈవిషయంపై అధికారులను సంప్రదించగా నీటి కాలువలు ధ్వంసం చేసిన వారిపై చర్యలుతీసుకుంటామని పోలీసులకు సమాచారం అందించమన్నారు. కాగా మంత్రి, కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినా కొందరు లెక్కచేయకుండా ప్రవర్తించి పంటలు ఎండేలాచేస్తున్నారని మండిపడుతున్నారు. నీటివిడుదల నిలిపివేస్తే సుమారు 3గ్రామాల్లో 500 ఎకరాలలో వరి పంట ఎండిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## హోలీవేడుకల్లో రంగులు చల్లుకున్న కార్పొరేటర్



హోలీ వేడుకల్లో కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, మార్చి 14, ప్రభాతవార్త:**
హోలీపండగను రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో శుక్రవారం ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లోభాగంగా కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కుటుంబసభ్యులతో కలిసి కాలనీల్లో తిరుగాడుతూ రంగులుచల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ఫిషర్‌మెన్ చైర్మన్‌ని సన్మానించిన గంగపుత్రులు



ఫిషర్‌మెన్ చైర్మన్ సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:**
జిల్లాలోని కొండాపూర్ గంగపుత్రసంఘం సభ్యులు తెలంగాణరాష్ట్ర ఫిషర్మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను హైదారాబాద్‌లో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఫిషర్మెన్ ప్రధానకార్యదర్శి గుండు వెంకటేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగాసత్కరించారు. గ్రామంలో గంగపుత్రులకు సొసైటీలో సభ్యత్వాలు లేనందున సభ్యత్వాలు ఇప్పించాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గంగపుత్రులకు ఎలాంటి సమస్యలున్నా తనదృష్టికి తేవాలని పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజ్జ లక్ష్మణ్, నర్సయ్య, యేసురత్నం,మల్లయ్య,కనకయ్య,నవీన్,దాసు,గంగపుత్రులు పాల్గొన్నారు.

## సిపిఐలో చేరిన కానుగుల రమణాకర్



సిపిఐ పార్టీలో చేరుతున్న కానుగుల రమణాకర్

**గజ్వేల్ టౌన్, మార్చి 14, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ మండలకేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ఆధ్వర్యంలో గజ్వేల్ బిఎస్పీ నాయకుడు కానుగుల రమణాకర్ సిపిఐపార్టీలో చేరగా జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వణేష, కిష్టాపురం లక్ష్మణ్, గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా హోలీ సంబరాలు

**మనూర్, మార్చి 14, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన మనూర్‌తోపాటు మండలంలోని ఆయాగ్రామాల్లో శుక్రవారం హోలీని సంబరంగా జరుపుకున్నారు. ఉదయంనుంచి గ్రామాల్లో చిన్నారులు, యువకులు కేరింతలతో ప్రజలపై రంగులుచల్లి పండగ శుభాకాంక్షలు తెలిపారు.



మనూర్‌లో హోలి పండగను జరుపుకుంటున్న యువకులు

## హద్నూర్ దత్తగిరి ఆశ్రమంలో పల్లకీసేవ

-పాదయాత్రకు వీడ్కోలు పలికిన గ్రామభక్తులు



దత్తగిరి ఆశ్రమంలో పూజలు చేస్తున్న భక్తులు, పాదయాత్రికులు

**న్యాల్‌కల్, మార్చి 14, ప్రభాతవార్త:**
మండలంలోని హద్నూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో శుక్రవారం ఉదయం పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ 1008మహంత్ మహామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ నేతృత్వంలో వేదపాఠశాల విద్యార్థులు వేదమంత్రాలు వల్లిస్తుండగా గ్రామభక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారంరాత్రికి గ్రామానికిచేరుకున్న పాదయాత్ర పల్లకిసేవ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో విడిదిచేశారు. పాదయాత్రికులకు, గ్రామ భక్తులకు గ్రామస్థుల సహకారంతో అన్నదానవితరణ నిర్వహించారు. గ్రామం నుంచి పాదయాత్ర పల్లకిసేవలను శ్రీపాదవల్లభ దిగంబరా అనే నామస్మరణ చేస్తూ గ్రామస్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. మండలంలోని న్యామతాబాద్ చౌరస్తా (గంగ్వార్-అల్లాదుర్గం రోడ్డు)వద్ద పాదయాత్ర పల్లకిసేవకు న్యామతాబాద్ గ్రామభక్తులు ఘనంగా స్వాగతంపలికి పాదయాత్రిలకు అల్పాహారం అందచేశారు. గంగ్వార్ చౌరస్తా, మిర్జాపూర్(బి), మల్కాపూర్ చౌరస్తాల వద్ద పాదయాత్ర పల్లకిసేవను దర్శించుకుని యాత్రికులకు వీడ్కోలు పలికారు.

## కైలాసగిరి చేరుకున్న పాదయాత్ర పల్లకీసేవ

-పల్లకీసేవకు జహీరాబాద్‌లో ఘనంగా ఆహ్వానం



జహీరాబాద్ కైలాసగిరికి చేరుకున్న పాదయాత్ర పల్లకీసేవ

**జహీరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:**
46వ వార్షిక అమరతిథిని పురస్కరించుకుని మనూర్ మండల పరిధిలోని బెల్లాపూర్ దత్తగిరి ఆశ్రమంనుంచి ప్రారంభమైన పాదయాత్ర పల్లకీసేవ మనూర్,నారాయణఖేడ్,రాయికోడ్,న్యాల్‌కల్ మండలాల మీదుగా శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని కైలాసగిరి ఆలయానికి చేరుకుంది. జహీరాబాద్ పట్టణానికి చేరుకున్న పాదయాత్ర పల్లకిసేవకి పట్టణవాసులు ఘనంగా స్వాగతంపలికారు. పాదయాత్ర పల్లకిసేవ కైలాసగిరి ఆలయానికి చేరుకుని ఆలయంలో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## చదువుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుంది

-ఎంఈవో సత్తు యాదవరెడ్డి





పాఠశాల వార్షికోత్సవంలోపాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయుల దృశ్యం

**చిన్నకోడూరు, మార్చి 14, ప్రభాతవార్త:**
చదువుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుందని ఎంఈవో సత్తు యాదవరెడ్డి అన్నారు. మండలపరిధిలోని కమ్మర్లపల్లిలో నిర్వహించిన ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో ఆయనపాల్గొని మాట్లాడారు. గ్రామంలోని ప్రతివిద్యార్థి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వపాఠశాలలో మధ్యాహ్నభోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులతోపాటు నాణ్యమైనవిద్య అందుతుందన్నారు. హెచ్‌ఎం పానుగంటి నరసింహాచారి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ భాస్కర్, రాజు, ఉపాధ్యాయులు రామకృష్ణ, రేణుక, దీప్తి, మమత, అమ్మద ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ స్వప్న, మాజీ ఎస్ఎంసి చైర్మన్ యాదగిరి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అనంతపద్మనాభస్వామి కళ్యాణం

### అనంతపద్మనాభస్వామి జాతర మహోత్సవాలు



మాజీ ఎమ్మెల్యే హన్మంతరావును సన్మానిస్తున్న ఆలయకమిటీ బాధ్యులు

**పాపన్నపేట, మార్చి 14, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కొలువున్న శ్రీ అనంతపద్మనాభస్వామి జాతర మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భూదేవి సమేత అనంతపద్మనాభస్వామి కల్యాణోత్సవం కన్నుల పండువగా జరుపుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఏడుపాయల వనదుర్గాభవానీదేవి ఆలయం తరపున ఆలయ అర్చకులు, సిబ్బంది స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే హన్మంతరావును ఆలయకమిటీ బాధ్యులు సాదరంగా స్వాగతంపలికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి హన్మంతు కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు గోవింద్‌నాయక్, కొత్లపల్లిసొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, మాజీ జడ్పీటిసి సభ్యులు మల్లప్ప, బైండ్ల సత్యనారాయణ, నాయకులు సందీప్, సంతోష్ గౌడ్, అజయ్, కుమార్, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు



హోలీ వేడుకలలో చిన్నారుల దృశ్యం

**హుస్నాబాద్‌రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా శుక్రవారం హోలీవేడుకలు ఘనంగా జరిగాయి. చిన్న,పెద్ద తేడాలులేకుండా అన్నివర్గాల ప్రజలు రంగులు చల్లుకుంటూ కేరింతలుకొడుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హుస్నాబాద్ మండలంతో పాటు ఆయా గ్రామాలలో సౌండ్ బాక్సులు ఏర్పాటు చేసుకుని మహిళలు, పురుషులు, చిన్న,పెద్ద తేడాలు లేకుండా నృత్యాలు చేశారు. ఇక చిన్నారుల ఆనందాలకు అవధులు లేకుండాపోయాయి. గ్రామాలలోసైతం మహిళలు ఈహోలీ వేడుకలను ఘనంగా జరుపుకుని సంతోషం వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాలలో యువత డప్పుచప్పుళ్లతో వీధుల్లోతిరుగుతూ వేడుకలు నిర్వహించుకున్నారు. హోలీ సందర్బంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## హోలీవేడుకలలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్



హోలీవేడుకలలో మున్సిపల్ మాజీచైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్, మహిళలు

**హుస్నాబాద్‌టౌన్, మార్చి 14, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ పట్టణకేంద్రంలో శుక్రవారం అన్నివార్డులలో హోలీ వేడకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని శివాజీనగర్‌లో ఏర్పాటు చేసిన వేడుకలలో మున్సిపల్ మాజీచైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, మాజీ వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డిలతో కలసి హాజరై ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కాలనీలోని మహిళలతో కోలాటం ఆటలు ఆడడంతోపాటు సౌండ్‌బాక్సులు ఏర్పాటుచేసి నృత్యాలుచేసి అందరిని అలరించారు. ఈవేడుకల్లో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు బోజు రమదేవిరవిందర్, వాల సుప్రజ నవీన్‌రావుతోపాటు హేమలత, సుచిత్ర, విజయ, రజితతోపాటు కన్యాకుమారి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రూప్1లో 103వ ర్యాంక్ అభ్యర్థిని సత్కరించిన మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్



ఉత్తమఫలితాలు సాధించిన అభ్యర్థిని సత్కరిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్

**హుస్నాబాద్‌రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ మున్సిపల్ మాజీవైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డిల కుమారుడు మణికంటేశ్వర్‌రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్1 ఫలితాలలో 103వ ర్యాంకు సాధించడంపట్ల హర్షం వ్యక్తంచేస్తూ శుక్రవారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్‌చైర్మన్‌తోపాటు మాజీకౌన్సిలర్ బోజు రమాదేవి రవిందర్, తిరుమల్‌రెడ్డి, వెంకటయ్య, మాధవరెడ్డి, ఎండి అయూబ్‌లున్నారు.

## టీబేస్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు



హోలీ వేడుకలు జరుపుకుంటున్న బంజారాలు

**జహీరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:**
జహీరాబాద్ పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలోని బంజారా భవన్‌లో శుక్రవారం టీ బేస్ ఆధ్వర్యంలో హోలి వేడుకలను కనుల పండువగా జరుపుకున్నారు. ఆట పాటలతో బంజారాల సంస్కృతి సాంప్రదాయాలతో రంగులు చల్లుకుంటూ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో టీ బేస్ నాయకులు, బంజారా నాయకులు పాల్గొన్నారు.

## మనోవేదనతో యువకుడి ఆత్మహత్య

**చిన్నశంకరంపేట, మార్చి 14, ప్రభాతవార్త:**
మనోవేదనతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధి మడూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం, మడూర్ గ్రామానికి చెందిన శివరాజ్(24), వ్యవసాయంచేసుకుంటూ జీవనంసాగిస్తున్నాడు. గురువారంసాయంత్రం శివరాజ్ కౌలుకుతీసుకున్న పొలానికి నీళ్ల పెట్టడానికి వెళ్తున్నానని చెప్పి ఇంటినుండి వెళ్లాడు. అర్ధరాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో శివరాజ్‌తండ్రి యాదగిరి, కౌలుకు ఇచ్చిన పొలం యజమాని సత్యనారాయణ కలిసి అర్ధరాత్రి పొలంవద్దకు వెళ్లిచూడగా శివరాజ్ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకుపాల్పడ్డాడు. గత కొంతకాలంగా వివాహం కావడంలేదని మనోవేదనకు గురవుతుండేవాడని, తనకన్న చిన్నవాళ్లకు వివాహం అవుతుండటం, తనకు పెళ్లిసంబంధం కుదరకపోవడంతో మనోవేదనతో తనకుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి తెలిపారు. మృతునితండ్రి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గుండెపోటుతో మాజీ ఎంపిటిసి మృతి

**ములుగు, మార్చి 14, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కొట్యాలగ్రామ మాజీ ఎంపిటిసి కొమ్ము శ్రీనివాస్ గుండెపోటుతో గురువారంరాత్రి మృతిచెందారు. గతకొద్దిరోజులుగా గుండెనొప్పితో బాధపడుతున్న ఆయన లక్ష్మక్కపల్లిలోని ఆర్‌విఎం ఆసుపత్రిలో చికిత్సపొందారు. ఆసుపత్రినుండి ఇంటికివచ్చిన శ్రీనివాస్ కొద్దిరోజులకే పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు శ్రీనివాస్‌కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢసంతాపం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ మృతి తీరనిలోటని, ఆయన చేసినసేవలను గుర్తుచేసుకున్నారు.